క్లుప్తంగా

ఫైలేరియా వ్యాధిపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్వరరావు

రెంజల్(బోధన్): రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఫైలేరియా వ్యాధిపై సిబ్బందికి అవగాహన సమావేశం నిర్వహించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఫైలేరియాపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. క్యూలెక్స్ దోమ కుట్టడంతో ఈ వ్యాధి వస్తుందన్నారు. ఈ నెల 13 నుంచి 25వ తేదీ వరకు ఎంపిక చేసిన ప్రతి గ్రామంలో అనుమానితులకు రక్త పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఆరోగ్య సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని రెంజల్ ఆస్పత్రి వైద్యుడు వినయ్‌కుమార్ అన్నారు. సమావేశంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్‌కుమార్, రవీందర్‌లు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న గజానంద్

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు, 16వ వార్డు ప్రజలకు శుక్రవారం స్వచ్ఛతపై మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ తెలిపారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. అలాగే స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగంగా విద్యార్థులతో ఫీడ్‌బ్యాక్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వేణుప్రసాద్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, వార్డ్ ఆఫీసర్ అవినాష్, మెప్మా ఆర్పీ వాణి, మున్సిపల్ సిబ్బందిగా నరేష్, రవి, ప్రశాంత్, రమేష్, గంగాప్రసాద్, నరసయ్య పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎస్‌బీఐ మేనేజర్ చంద్రశేఖర్

రుద్రూర్: బ్యాంకులు అందజేస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించాలని పొతంగల్ ఎస్‌బీఐ మేనేజర్ చంద్రశేఖర్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందజేశారు. బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మల్లికార్జున్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

దివ్యాంగుల సేవలో కోరమాండల్



భవిత కేంద్రానికి టీఎల్‌ఎం ను అందజేస్తున్న కోరమాండల్ ప్రతినిధి

ఆర్మూర్: దివ్యాంగులు సమాజంలో ఉన్నతంగా ఎదగడానికి తమ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఫ్యూచర్ పాజిటివ్ స్వచ్ఛంద సంస్థ పలు సేవా కార్యక్రమాలను చేపడుతోందని సంస్థ ప్రతినిధి కే.అఖిల్ రెడ్డి, వీ.కిషోర్, ఆదిత్య పేర్కొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రానికి సుమారు రూ.50 వేల విలువైన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్‌ఎం)ను శుక్రవారం అందజేశారు. కోరమాండల్, ఇక్కా లెర్నింగ్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం అధికారుల అనుమతితో టీఎల్‌ఎం పంపిణీ చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ మండల విద్యాధికారి రాజ గంగారాం, ఐఈఆర్పీలు కిషన్, సురేష్, సీజీవీ లావణ్య పాల్గొన్నారు.

అత్యాచారం చేసిన దుండగుడిని శిక్షించాలి

రుద్రూర్: జగిత్యాల జిల్లాలో ఆశా వర్కర్‌పై అత్యాచారం చేసిన దుండగుడిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రుద్రూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలక్ష్మి, వాణి డిమాండ్ చేశారు. రుద్రూర్ మండల కేంద్రంలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాధితురాలి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారంలో మహిళల సత్తా

- ఉపాధిని పొందుతున్న వైనం
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారు. వ్యాపారులుగా ఎదుగుతున్నారు. కష్టాలను బెదురులేకుండా ఎదుర్కొంటున్నారు. ఇంటాబయట తమదైన ముద్రవేస్తున్నారు. స్వయం ఉపాధి పొందుతున్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళల అనుభవాలపై సాక్షి ప్రత్యేక కథనం.

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలో ఎస్‌హెచ్‌జీ మహిళలు వ్యాపార రంగాల్లో రాణిస్తున్నారు. స్వయం సమృద్ధికి వారే బాటలు వేసుకుని ఉపాధిని పొందుతున్నారు.

జనరల్ స్టోర్ నడుపుతూ..



డొంకేశ్వర్ గ్రామానికి చెందిన బత్తిని లహరి జయశ్రీ మహిళా సంఘంలో సభ్యురాలు. ఇంటి వద్దే ఏదైనా వ్యాపారం చేయాలనే ఆలోచనతో బ్యాంకు లింకేజీ ద్వారా రూ.3లక్షల రుణం తీసుకొని ఏడేళ్ల క్రితం గ్రామంలోనే లేడీస్ జనరల్ స్టోర్‌ను ఏర్పాటు చేసుకుంది. స్టోర్‌ను సొంతగా నడుపుతూ నెలకు రూ.10వేలకు పైనే ఉపాధిని పొందుతూ ఆదర్శంగా నిలుస్తోంది.

కెమిస్ట్రీ అధ్యాపకురాలిగా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా ..



రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ అధ్యాపకురాలిగా అవార్డును అందుకుంటున్న డాక్టర్ సునీత (ఫైల్)

ఆర్మూర్: ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ సునీత జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్‌గా అందిస్తున్న సేవలతో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. దీంతో విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో భాగస్వాములు అవుతున్నారు. బోధన్ పట్టణానికి చెందిన సునీత తల్లిదండ్రులు, భర్త ప్రోత్సాహంతో కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ, ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసుకొని 1999లో కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలిగా వృత్తిని ప్రారంభించారు. 2024లో ఆర్మూర్ డిగ్రీ కళాశాలకు బదిలీపై వచ్చి వైస్ ప్రిన్సిపల్‌గా కొనసాగుతున్నారు. ఈ ఏడాది జనవరి 26న ఢిల్లీలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ రిపబ్లిక్‌డే పెరేడ్ క్యాంప్‌లో ఏపీ రాష్ట్రాలకు కాంటింజెంట్ లీడర్‌గా వ్యవహరించారు. 2017లో కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి నుంచి ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా, 2020లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపకురాలిగా, 2021లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అధ్యాపకురాలిగా, 2023లో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా స్థాయిలో స్పెషల్ కంట్రిబ్యూషన్ అవార్డును సునీత అందుకున్నారు.

పశుపోషణలో ఆదర్శం సాలంపాడ్ గ్రామ మహిళలు



సాలంపాడ్ క్యాంప్‌లో టీవీఎస్ మోపెడ్‌పై పశుగ్రాసం తీసుకొస్తున్న కోట వసుంధర



సాలంపాడ్ క్యాంప్‌లో పాడిపశువులకు పచ్చిగడ్డి వేస్తున్న శ్రీదేవి

బోధన్‌రూరల్ : సాలూర మండలంలోని సాలంపాడ్ క్యాంప్ గ్రామ మహిళలు పశుపోషణలో ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలో సుమారు 400లకు పైగా కుటుంబాలు ఉండగా సింహభాగం కుటుంబాలు వ్యవసాయం, పాడి పోషణే తమ జీవనోపాధిగా మలుచుకున్నారు. వ్యవసాయంమే ప్రధాన జీవనాధారమైన సాలంపాడ్ క్యాంప్ గ్రామంలో పురుషులు పంటల సాగుపై దృష్టి సారిస్తుంటే గ్రామంలోని మహిళలు పాడి పోషణలో శ్రమిస్తూ పాల ఉత్పత్తిలో విజయవంతంగా ముందుకుసాగుతున్నారు. మార్కెట్ ధర ప్రకారం లీటర్ పాలను రూ.60 నుంచి రూ.80 వరకు విక్రయిస్తున్నారు. వీటిలో మూడో భాగం పశువుల పోషణకు ఖర్చు చేస్తున్నారు. మిగిలిన మొత్తాన్ని తమ ఆదాయంగా మలుచుకుని పశుపోషణలో తమ ప్రత్యేకతను చాటుతున్నారు.

సొంత కాళ్లపై నిలబడి..



నందిపేట మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన మంజుల సాయిబాబా (1) మహిళా సంఘంలో సభ్యురాలు. ఏదైనా చిన్న వ్యాపారం చేయాలనుకొని రూ.50వేల బ్యాంకు లింకేజీ, రూ.30వేలు స్త్రీనిధి రుణంతో కిరాణా షాప్ ప్రారంభించింది. అలాగే కిరాణం, అగర్‌బత్తీల తయారీనే కాకుండా మసాలాలు, పిండి వంటలు తయారు ప్యాకింగ్ చేసి వాటిని విక్రయిస్తోంది. సొంత కాళ్లపై నిలబడి ఉపాధిని పొందుతూ పిల్లలను చదవిస్తోంది.

మహిళల జీవన ప్రయాణం ఇలా

- ఆకుపై చిత్రం చెక్కిన మోర్తాడ్ చిత్రకారుడు మోత్కు రాము



మోర్తాడ్(బాల్కొండ): బాల్య దశ మొదలుకొని ఒక్కో దశలో మహిళల్లో జరిగే మార్పులను కళ్లకు కట్టినట్లుగా చిత్రీకరించిన మోర్తాడ్ చిత్రకారుడు మోత్కు రామును అందరూ అభినందిస్తున్నారు. శనివారం నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చిత్రకారుడు రాము ఆకులో మహిళల వివిధ దశలు వచ్చేలా కత్తిరించాడు.

త్వరలో అంకాపూర్ ఆరోగ్య కేంద్రానికి నిధులు

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో గ్రామీణ ప్రజలకు వైద్యం
- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



స్థలాన్ని పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

ఆర్మూర్: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో గ్రామీణ ప్రజలకు వైద్యం అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న చికిత్సలకు వైద్యం పొందడానికి సులువుగా ఉండటంతో పాటు చుట్టూపక్కల ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుందన్నారు. అతి త్వరలో అంకాపూర్ లో ఆరోగ్య కేంద్రానికి నిధులు మంజూరు అవుతాయన్నారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి హారిక, మండల సర్వేయర్ రత్నాకర్, అర్‌ఐ దశరథ్ తదితరులున్నారు.

వైద్య సేవలు అభినందనీయం

పెర్కిట్(ఆర్మూర్): ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. అంకాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హైదరబాద్ యశోద ఆస్పత్రి వైద్య బృందంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులకు వైద్య సేవలందించడానికి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన వీడీసీని అభినందించారు. యశోద ఆస్పత్రి వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగా రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు సల్లా మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ విట్టం జీవన్, నాయకులు పవన్ పండిత్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే భవిష్యత్తు



మాట్లాడుతున్న ఎంఈవో రాజీ మంజూష

బోధన్: చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎంఈవో రాజీ మంజూష అన్నారు.శుక్రవారం సాలూరలో నిర్వహించిన వాగ్దేవి విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శలు ఆకట్టుకున్నాయి .పాఠశాల డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ జనార్దన్, మాజీ ఉపసర్పంచ్ సాయిలు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్, ప్రతినిధులు శ్రీనివాస్‌రావు, హరికృష్ణ, కృష్ణ మోహన్, గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు, పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎత్తొండ పాఠశాల వార్షికోత్సవం

రుద్రూర్: కోటగిరి మండలం ఎత్తొండ జెడ్పీహెచ్ఎస్ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో శ్రీనివాస్ రావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పొతంగల్ ఎంఈవో శంకర్, హెచ్ఎం అలవేణి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాపారావు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థులు



రైతు పాపారావుతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఎడపల్లి(బోధన్): జిల్లా కేంద్రంలోని కోటగల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం మండలంలోని జైతాపూర్ ఆదర్శ రైతు కరుటూరి పాపారావు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. పాపారావు విద్యార్థులకు అతి తక్కువ స్థలంలో ఎక్కువ రకాల పండ్ల, కూరగాయల, ఇతర రకాల మెడిసినల్ మొక్కలను పెంచుతున్న విధానాన్ని వివరించారు. అలాగే సారంగాపూర్‌లో ఉన్న విజయ డెయిరీని సందర్శించి అక్కడ పాల ఉత్పత్తి విధానాన్ని విద్యార్థులు తెలుసుకున్నారు. పాఠశాల నుంచి మొత్తం 198 మంది, అలాగే 75 మంది జైతాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వెళ్లారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లేశం, ఉపాధ్యాయులు కే. గంగా కిషన్, మాధవి, రాములు, శ్రీహరి, రజని, పాల్గొన్నారు.

మహిళలు చైతన్యవంతులు కావాలి

- బోధన్ కోర్టు అదనపు జిల్లా న్యాయమూర్తి రవికుమార్



బోధన్ కోర్టులో మహిళా ఉద్యోగులతో న్యాయమూర్తులు



వేల్పూర్ ఎస్టీటీ సంఘం ఆధ్వర్యంలో..

సాక్షి, నెట్‌వర్క్ : మహిళలకు కల్పించిన రక్షణ చట్టాలు, హక్కులపై అవగాహన పెంచుకొని చైతన్యవంతులు కావాలని బోధన్ కోర్టు ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.రవికుమార్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా న్యాయవాదులు,కోర్టు, పోలీస్ శాఖల మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోక్ష ఫౌండేషన్, ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో, కోటగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ, పొతంగల్ మండల కేంద్రంలో పీఆర్టీయూ మండల శాఖ , వేల్పూర్ మండల ఎస్టీటీ టీచర్స్ యూనియన్, రుద్రూర్‌లో పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. బోధన్‌లో పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పుట్ట లక్ష్మి అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అలాగే నందిపేటలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో నాయకులు మహిళా దినోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

దాతల దాతృత్వంతో అభివృద్ధి కార్యక్రమాలు


- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

మోర్తాడ్: దాతల దాతృత్వంతోనే అభివృద్ధి కార్యక్రమాలు అందుతాయని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని ధర్మోరాలో నూతనంగా నిర్మించిన శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గ్రామానికి చెందిన ముస్కు అనూప్ కుమార్ రెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం పనులు పూర్తి కాగా విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అనూప్‌రెడ్డి అందించిన రూ.12లక్షల విరాళంతో నిర్మించనున్న పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి సుదర్శన్‌రెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యావలంటీర్లకు అనూప్‌రెడ్డి ప్రతి నెలా రూ.10వేల వేతనం అందిస్తుండటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు సుంకెట్ అన్వేష్‌రెడ్డి, తాహెర్‌బిన్ హందాన్, వ్యవసాయ కార్పొరేషన్ సభ్యుడు గడుగు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు లోక భూపతిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘునందన్‌చారీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులకు దాతల విరాళం



ఆలయానికి విరాళం అందిస్తున్న అశోక్‌సేట్

రెంజల్(బోధన్): మండలంలోని సాటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి శుక్రవారం పలువురు దాతలు విరాళాలను అందించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు పలువురు దాతలను సంప్రదించారు. ఈమేరకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా రూ. 25 వేలు, రెంజల్‌లోని సదానంద్ రైస్‌మిల్ యజమాని అశోక్‌సేట్ రూ. 21 వేలు, మరో రైస్‌మిల్ యజమాని పెంటయ్య రూ. 11 వేల చొప్పున అందించారు. కాంగ్రెస్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు లచ్చవార్ నితిన్, విండో డైరెక్టర్ సాయిలు, గ్రామస్తులు గంగారాం, బీజేపీ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సంతోష్, కుర్మె సాయిలు, సంతోష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	రాక్షస(తెలుగు)-1.45 సీతమ్మావాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-4.20. 10.10 నారీ(ది ఉమెన్)(తెలుగు)-7.35
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(తెలుగు)-10.15. సివంగి(తెలుగు)-1.30. రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్(తెలుగు)-4.10. 7.20. 10.30
స్క్రీన్-3-	ఛావా(తెలుగు)-10.00. 4.20. కింగ్స్‌టన్(తెలుగు)-1.20.7.40. 10.40
స్క్రీన్-4	ఛావా(తెలుగు)-12.20. 7.00. ఛావా(హిందీ)-3.40. 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-11.00.4.40.10.30 ఛావా(హిందీ)-1.45. 7.40
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-1.30. 7.30 నారి(తెలుగు)-4.40 రా.. రాజా(తెలుగు)-10.30
స్క్రీన్-3	జిగేల్(తెలుగు)-11.00 కింగ్స్టన్(తెలుగు)-1.30. 7.30 రిటర్న్ ఆఫ్ డ్రాగన్(తెలుగు)-4.40. 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(తెలుగు)-10.00 కింగ్స్టన్(తెలుగు)-1.20. 7.40 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.20. 10.40
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-10.15 ఛావా(హిందీ)-1.30. 10.50 సివంగి(తెలుగు)-4.50 ఛావా(తెలుగు)-7.30
స్క్రీన్-3	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.25 ఛావా(తెలుగు)-1.35 మిక్కీ-17(ఇంగ్లీష్)-4.55. 7.50 కింగ్స్టన్(తెలుగు)-10.45
స్క్రీన్ -4	నారి(తెలుగు)-10.35 మిక్కీ-17(ఇంగ్లీష్)-1.10 కోపమా(తెలుగు)-1.30 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-4.05. 10.30 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.20
లలితామహల్	సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు
దేవి	మజాకా(తెలుగు)
నటరాజ్	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్
విజయ్	ఛావా (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,800	వెండి(కిలో)	1,01,200
22 క్యారెట్స్	81,400		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలి

కమ్మర్‌పల్లి: ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని ఎంపీడీవో రాజశ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నాగాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. జీపీ కార్యదర్శి సంధ్య, మహిళా సమాఖ్య ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సీసీలు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై కళాజాత

వేల్పూర్: మండల కేంద్రంలో శుక్రవారం నందిని కళాబృందం ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణపై కళాజాత ప్రచారం నిర్వహించారు. పీహెచ్‌సి సీహెచ్‌వో సత్యనారాయణ, ఆరోగ్య కార్యకర్త రాధిక, ఆశావర్కర్ శ్రీదేవి, కళాకారులు శ్రీనివాస్, రమేశ్, జనార్దన్, నాగరాజు, సతీష్, కరుణాకర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

అసంపూర్తి భవనంలో అసాంఘిక కార్యకలాపాలు

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న అంగన్ వాడీ భవనంలో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని కోటగిరి మండల బీజేపీ అధ్యక్షుడు ఏముల నవీన్ ఆరోపించారు. మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో నిర్మిస్తున్న అంగన్ వాడీ భవనాన్ని శుక్రవారం బీజేపీ నాయకులు పరిశీలించారు. బీజేపీ నాయకులు బజరంగ్ హన్మండ్లు, వడ్ల శ్యాం, రాజు, సాయిలు, రోషన్, సాయిలు, ప్రశాంత్ తదితరులున్నారు.

ఘనంగా రాయల చంద్రబోస్ వర్ధంతి

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో శుక్రవారం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి బి. దేవారం, ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి బి. కిషన్, నాయకులు యు. రాజన్న, శేఖర్, నరేందర్, గంగాధర్, పద్మ, లక్ష్మీ, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'రాయల' వర్ధంతి సభను విజయవంతం చేయాలి

బోధన్: ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 9న నిర్వహించనున్న సీపీఎం (ఎంఎల్) మాస్ లైన్ అగ్రనేత రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ డివిజన్ ప్రతినిధి మల్లేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో వర్ధంతి సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.

నేడు రుద్రూర్‌లో మట్టి స్నానం

రుద్రూర్: మండల కేంద్రంలోని పతంజలి యజ్ఞ సహిత యోగా కేంద్రం ఆధ్వర్యంలో శనివారం మట్టి స్నానం (మడ్ బాత్) నిర్వహిస్తున్నట్లు కేంద్రం సభ్యులు కెవి మోహన్, పురుషోత్తం తెలిపారు. జవహర్‌నగర్ కాలనీ అంబం రోడ్డులో ఉన్న యోగా హాల్ వద్ద వివిధ ఔషధ మూలికలతో మట్టి స్నానం ఉంటుందని వివరించారు. ఆసక్తి గల వారు నిర్వహకులను సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవీపేట : మండలంలోని రాంపూర్ సబ్ స్టేషన్‌లో శనివారం మరమ్మతులు నిర్వహించడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. పరిధిలోని రాంపూర్, ఫతేనగర్, ఫస్ట్ ప్లాట్, ధర్మ్యాపూర్ తండాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.